రాగం : తాళం : గానం :

రచన : ఎమ్.కె.రాము సంగీతం : కె. రామాచారి

# 42. వందనం

ప ॥ వందనం చేయనా హరిచందనం పూయనా
అభినందనలందించనా ఓ మనిషీ మంచి మనిషీ
ఓ మనిషి మంచి మనిషీ ॥ వందనం ॥

చ ॥ 1 నీ మాటలో మనసు పరిమళించనీ
నీ చేతలో మానవత రవళించనీ
నిస్వార్థం నీ ధ్యేయమై నిజాయతీ నీ ధర్మమై
నిప్పులాంటి నీతి నీకు తోడుగా స్వచ్ఛమైన త్యాగమే నీడగా
కలకాలము నిలిచిపో చిరస్థాయిగా చిరంజీవిగా ॥ వందనం ॥

చ ॥ 2 నీ బాటలో పల్లేరులున్నా ఏరివేసి మల్లెలను పరచిపో
నీ బ్రతుకులో చేదు నిజాలున్నా భరియించి అమృతాన్ని పంచిపో
పరార్థమే నీ మజిలీయై ప్రశాంతతే నీగమ్యమై
కలకాలము నిలిచిపో చిరస్థాయిగా చిరంజీవిగా ॥ వందనం ॥